

www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY



సంపుటి: 01 | సంచిక: 224 | హైదరాబాద్ | శుక్రవారం | 05-12-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు


## ఎస్పీబీ పేరుతో రాజకీయాలా..?



**ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు.. మహేశ్ గౌడ్ ఫైరింగ్**

**హైదరాబాద్ కాలుష్యం నివారణకు హిల్ట్ పాలసీ**

**బీజేపీ–బీఆర్ఎస్ ఒకటే..**

**ఎస్పీబీ పేరుతో మతరాజకీయం తగదు : మహేశ్ గౌడ్**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల ఉదాహరణతో మాట్లాడితే దాన్ని మతరాజకీయాలుగా మార్చడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. కుల, మతాల పేరుతో రాజకీయాలు చేయడం ప్రజలు ఒప్పుకోరని స్పష్టం చేసిన మహేశ్ గౌడ్, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల పరిశ్రమల వికాసానికి

..మిగతా 2లో

## రూ.300 కోట్ల భూవివాదం.. మంత్రి పొంగులేటి కంపెనీపై ఎఫ్ఐఆర్!

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సంస్థపై భూకబ్జా ఆరోపణలు**

**హైదరాబాద్ శివార్లలో రూ.300 కోట్ల విలువైన భూమిపై వివాదం**

**అర్ధరాత్రి జేసీబీలతో ప్రహరీగోడ, గోశాలను కూల్చివేశారని ఫిర్యాదు**

**రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు పలువురిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు**

**ఆరోపణలు నిరాధారం అన్న మంత్రి పొంగులేటి**

02





## పంచాయతీ ఎన్నికల్లో జోక్యం చేసుకోలేం

**ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాక ఏం చేయలేం**

**రిజర్వేషన్ల ప్రక్రియ సరిగ్గా జరగలేదంటూ పిటిషనర్ల వాదనలు**

**హైకోర్టు సంచలన తీర్పు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

తెలంగాణ పంచాయతీ రాజ్ వ్యవస్థలో రిజర్వేషన్ల కేటాయింపుపై దాఖలైన మొత్తం ఆరు పిటిషన్లపై రాష్ట్ర హైకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత న్యాయస్థానం జోక్యం చేసుకునే అవకాశం లేదని స్పష్టం చేస్తూ, పిటిషన్లను కొట్టివేసింది. ధర్మాసనం పేర్కొన్నదేమంటే ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత రిజర్వేషన్ల విషయానికైనా, ప్రాతినిధ్య కేటాయింపులకైనా కోర్టు ఆపడం చేయడం చట్టపరంగా సాధ్యం

..మిగతా 2లో



## ఐబొమ్మ పైరసీ కేసుపై నేడు తీర్పు

**కస్టడీ పిటిషన్లపై ముగిసిన విచారణ**

**ఒకే కేసులో ఇన్ని సార్లు కస్టడీ సరికాదన్న రవి తరఫు న్యాయవాదులు**




02



## ఎర్రబస్సే కాదు.. ఎయిర్ బస్సును ఆదిలాబాద్‌కు తీసుకొస్తా

### ఇక్కడికి ఎర్రబస్సు రావడమే కష్టంగా ఉండేది

**ప్రజా ప్రభుత్వం రెండేండ్లు పూర్తి చేసుకున్నది**

**దేవుడి దయవల్ల చిన్న వయసులో సీఎం అయ్యాను**

**గత పాలన మొత్తం నిర్బంధ రాజ్యమే**

**ఎమ్మెల్యేలకు నిధులు వచ్చేవి కాదు**

**సచివాలయానికి ఎవ్వరినీ రానిచ్చేవాళ్లు కాదు**

**మేం పార్టీలకతీతంగా పరిపాలన కొనసాగిస్తున్నాం**

**ఆదిలాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

ఆదిలాబాద్‌లో పరిశ్రమల ప్రగతికి కొత్త దారులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. "ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న అడవిలాంటి జిల్లా ఆదిలాబాద్‌లో ఇక ఎయిర్‌బస్ దిగే సమయం వస్తోంది" అని వ్యాఖ్యానించిన సీఎం, వచ్చే ఏడాది తిరిగేలోపే ఆదిలాబాద్ విమానాశ్రయ నిర్మాణ పనులు భూమి పూజ దశలోకి వెళ్తాయని హామీ ఇచ్చారు. ప్రజాపాలన

..మిగతా 2లో

## ప్రపంచాన్ని ఏఐ శాసిస్తుంది..

**టాలెంట్ కి కేరాఫ్ అడ్రస్ హైదరాబాద్**

**క్వాంటం ఎకానమీని హైదరాబాద్ లీడ్ చేయబోతుంది..**

**క్వాంటం టెక్నాలజీ విషయంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటాం..**

**రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని ఏఐ శాసించబోతుంది: డిప్యూటీ సీఎం భట్టి**



02

## నన్ను సస్పెండ్ చేసి రోడ్డు మీద వేశారు

### 20ఏళ్లు బీఆర్ఎస్ నా పార్టీ, నా కుటుంబ పార్టీ అని పనిచేశా

**అయినా ఏమాత్రం భయపడలేదు**

**20ఏళ్లు బీఆర్ఎస్ నా పార్టీ, నా కుటుంబ పార్టీ అని పనిచేశా**

**ఉద్యమంలో కూడా రోడ్ల మీదే ఉండి పోరాటం చేశాం**

**మళ్లీ తెలంగాణ ప్రజల కోసం రోడ్లపై ఉండి పోరాటం చేస్తా**

**బీద ప్రజల కోసం పంతం పట్టి ముందుకు పోతున్నా**

**కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేయించాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

'నేను 20 ఏళ్లు బీఆర్ఎస్ నా పార్టీ, నా కుటుంబ పార్టీ అని పనిచేశాను.. కానీ ఎందుకో కనికరం లేకుండా నన్ను సస్పెండ్ చేసి రోడ్డు మీద వేశారు.. అయినా ఏమాత్రం భయపడలేదు. ఎందుకంటే ఉద్యమంలో కూడా రోడ్ల మీదే ఉండి

..మిగతా 3లో


## భారత్‌లో అడుగుపెట్టిన పుతిన్

**ఘన స్వాగతం పలికిన ప్రధాని మోదీ**

**రష్యా అధ్యక్షుడికి విందు ఇవ్వనున్న ప్రధాని**

**నేడు భారత్, రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశం**

**రక్షణసహా కీలక ఒప్పందాలపై చర్చలు**




03

## అవినీతి అనకొండ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్ అరెస్ట్

**తెలంగాణ, ఏపీ, కర్ణాటకల్లో భారీ ఆస్తులు**

**ఏసీబీ సోదాల్లో బయటపడ్డ అక్రమాలు**

**ఏకకాలంలో అనేక చోట్ల సోదాలు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) శ్రీనివాస్ అక్రమాస్తుల కేసులో ఎట్టకేలకు ఎప్పటి అనుమానాలకే మొక్కజొన్న జెండా కట్టినట్లుగా అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభమైన ఈ దాడులు మూడు రాష్ట్రాల్లో చెలరేగడంతో, సంవత్సరాల తరబడి కూడబెట్టిన శ్రీనివాస్

..మిగతా 2లో



## హిల్ట్‌పై ఉద్యమిస్తాం

### కుంభకోణం పై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

**ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

**రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తాం**

**ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతాం**

**భూమిని కాపాడే దాకా మా పోరాటం కొనసాగింపు**

**మా ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తాం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

02



## పంచాయతీ ఎన్నికల్లో
# జోక్యం చేసుకోలేం

కాని విషయం. ''ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు కోర్టుల జోక్యం ప్రజాస్వామ్య పద్ధతుల్ని దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది'' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**పిటిషనర్ల వాదనలు**

పిటిషనర్లు తమ వాదనల్లో ఎస్సీ, ఎస్టీ జనాభా అసలు లేని గ్రామాల్లో కూడా ఆయా కులాలకు సర్పంచి, వార్డు సభ్యుల పదవులను రిజర్వ్ చేసినట్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించడం వల్ల పెద్ద ఎత్తున లోపాలు చోటుచేసుకున్నాయని వారు వాదించారు. కొత్తగా ఏర్పడిన గ్రామాలు, విలీనం అయిన గ్రామాల్లో తాజా జనాభా గణాంకాలు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల రిజర్వేషన్లు వాస్తవ పరిస్థితులకు సరిపోలడం లేదని తెలిపారు.

**ఎన్నికల సంఘం సమాధానం**

ఈ నేపథ్యంలో, రిజర్వేషన్ కేటాయించిన గ్రామంలో ఆయా కులానికి చెందిన అభ్యర్థులు లేకపోతే ఆ గ్రామంలో ఎన్నికలను నిర్వహించబోమని రాష్ట్ర ఎన్నికల సంఘం (SEC) కోర్టుకు స్పష్టం చేసింది. ఈ అంశాన్ని రికార్డు పైకి తీసుకున్న ధర్మాసనం, ఎన్నికల సంఘం వివరణ ప్రస్తుత పరిస్థితుల్లో సరైందని పేర్కొంది.

**విచారణ ముగింపు**

రెండు వైపుల వాదనలు విన్న అనంతరం, సదరు రిజర్వేషన్ కేటాయింపులను కోర్టు పునర్మూల్యాంకనం చేయాలని కోరిన పిటిషనర్ల అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. చట్టపరమైన పరిధిలో కోర్టుకు జోక్యం చేసే అవకాశం లేనందున పిటిషన్ల విచారణను ఇక్కడితో ముగిస్తున్నట్లు తీర్పు ఇచ్చింది.ఈ తీర్పుతో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై నెలకొన్న అనిశ్చితి తొలగిపోయినట్లు భావిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పుడు నోటిఫై చేసిన షెడ్యూలు ప్రకారం తదుపరి ఎన్నికల కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లనుంది.



## ఎర్రబస్సే కాదు.. ఎయిర్ బస్సును
# ఆదిలాబాద్‌కు తీసుకొస్తా

మొదటిపేజీ తరువాయి

విజయోత్సవాల భాగంగా ఆదిలాబాద్ పర్యటనలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

''రెండేళ్ల క్రితం ప్రజలు ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ పాలనకు గుడ్‌బై చెప్పారు. ఇప్పుడు ఆ ప్రజలే తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి మా ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివి. ఆ దిశగా ఒకరోజు కూడా సెలవు లేకుండా, ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నాను'' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సీఎం ఇంకా మాట్లాడుతూ - ''చిన్న వయసులోనే ఈ స్థాయిలో బాధ్యతలు రావడం ప్రజల దీవెన, దేవుని సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. గత పదేళ్లు విపక్ష ఎమ్మెల్యేలకు ప్రభుత్వం తలుపులు మూసేసిన పాలనను చూశాం. సచివాలయంలోకే రానివ్వని పరిస్థితులు నెలకొన్నాయి. అయితే మేము అలా కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్ఠం చేసే దిశగా అందరికీ అవకాశం కల్పిస్తున్నాం'' అన్నారు.

తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి - ''ఏ ఆశయంతో సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారో, అది గత పదేళ్లలో నెరవేరలేదు. అందుకే 'తెలంగాణ రైజింగ్-2047' పేరుతో అభివృద్ధి లక్ష్యాలను స్పష్టంగా పేర్కొంటూ డాక్యుమెంటరీ సిద్ధం చేశాం. పెట్టుబడులు తీసుకురావడానికి ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాదులో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం'' అని వివరించారు.

ఇంద్రవెల్లి ఆత్మగౌరవ ఉద్యమాన్ని గుర్తుచేసుకున్న సీఎం - ''పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇంద్రవెల్లి స్ఫూర్తితోనే పోరాటాలు ప్రారంభించాను. అధికారంలోకి వచ్చిన తొలి వారంలోనే ఇంద్రవెల్లి అమరుల స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే ఫైల్‌పై సంతకం పెట్టాను'' అని అన్నారు.

సింధు-ప్రాణహిత నీటి ప్రాజెక్టులపై మాట్లాడుతూ - ''ఆదిలాబాద్‌కు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వైఎస్ఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం దాన్ని పక్కనబెట్టి రూ.లక్ష కోట్ల భారీ వ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్టును మార్చారు. మూడేళ్లకే ఆ ప్రాజెక్టు కూలిపోయింది. ప్రజల డబ్బులతో కట్టిన ఆ ప్రాజెక్టును దోపిడీకి మార్గం చేశారన్న విషయం ఇవాళ ప్రజలకే స్పష్టమవుతోంది'' అని ఆయన విమర్శించారు.



''అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే పూర్తిస్థాయిలో నిర్మించి ఆదిలాబాద్‌కు సాగునీరు అందిస్తాం'' అని సీఎం తెలిపారు. ఉద్యోగాల విషయాన్ని ప్రస్తావిస్తూ - ''ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మరో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. యువతకు అవకాశాలు పెంచడమే మా ప్రభుత్వం లక్ష్యం'' అని హామీ ఇచ్చారు. బహిరంగ సభలో రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీగా పాల్గొన్నారు.




# హిల్ట్ పై ఉద్యమిస్తాం

- **ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు**
- **కుంభకోణం పై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు**
- **రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తాం**
- **ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతాం**
- **భూమిని కాపాడే దాకా మా పోరాటం కొనసాగింపు**
- **మా ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తాం**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్ ప్రభుత్వం హిల్ట్ పాలసీ పేరుతో 5 లక్షల కోట్ల రూపాయల భూ కుంభకోణానికి పాల్పడుతున్నదని, ఆ పాలసీపై న్యాయపోరాటం చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో గురువారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందంతో పర్యటించారు. కుత్బుల్లాపూర్ లోని షాపూర్ లో హమాలీ లతో మాట్లాడారు. అనంతరం పారిశ్రామిక ప్రాంతాల్లోని ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్ లు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదన్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావు.. ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు ప్రభుత్వం ఇచ్చిన భూములు అన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇవ్వడం జరిగిందన్నారు. లక్షన్నర రూపాయలకు గజం ధర మార్కెట్లో పలుకుతుంటే కేవలం 4000 రూపాయలకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్తున్నదన్నారు. హైదరాబాద్ లో ఇండ్లకు, పాఠశాలలకు, ఆసుపత్రులకు, చివరికి స్మశానాలకు స్థలం లేదు కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్నా ఇందిరమ్మ ఇండ్లు యంగ్ ఇండియా స్కూల్స్ ఆసుపత్రులు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజల కి వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు.ఈ అంశాన్ని ఇక్కడితో మా పార్టీ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హిల్ట్ పాలసీ కుంభకోణం పైన త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని, నగరంలో కాలనీలలో ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని, రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని వెల్లడించారు. ఈ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల ప్రజల భూమిని కాపాడే దాకా మా పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. మా ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తాము.. అవసరమైతే ఇందుకోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరం నుంచి కాలుష్య కారక పరిశ్రమలు బయటకి పంపించాలన్నది అందరి ఉద్దేశం అని, అందుకే ఎలాంటి పొల్యూషన్ లేని అంతర్జాతీయ స్థాయి ఫార్మసిటీని ఏర్పాటు చేశామన్నారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు ,వివేకానంద గౌడ్,పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ శాంబీపూర్ రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎస్పీబీ పేరుతో రాజకీయాలా..?

మొదటిపేజీ తరువాయి

అనుకూల వాతావరణం ఉందని అభిప్రాయ పడ్డారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇన్ అండ్ ఔట్ భూములను ప్రైవేట్ వారికి అప్పగించినప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించిన ఆయన, ప్రస్తుతం ఆయన చేస్తున్న వ్యాఖ్యలు బీజేపీ-బీఆర్ఎస్ రెండు ఒకే తీరుగా వ్యవహరిస్తున్నాయనే విషయాన్ని బయటపెడుతున్నాయని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో విచ్చలవిడిగా దోపిడీ జరిగిందని ఆరోపించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ అంశాన్ని కుల, మత రాజకీయాలకు ఉపయోగించడం సరికాదని మహేశ్ గౌడ్ ఖండించారు. ఎస్పీబీ దేశం గర్వించే



మహనీయ గాయకుడని, కళాకారులు సాహిత్యకారులకు కులం, మతం జోడించడం తగదని స్పష్టం చేశారు.

## ప్రపంచాన్ని ఏఐ శాసిస్తుంది..

- **టాలెంట్ కి కేరాఫ్ అడ్రస్ హైదరాబాద్**
- **క్వాంటం ఎకానమీని హైదరాబాద్ లీడ్ చేయబోతుంది..**
- **క్వాంటం టెక్నాలజీ విషయంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటాం..**
- **రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని ఏఐ శాసించబోతుంది: డిప్యూటీ సీఎం భట్టి**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. అయితే,



రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచాన్ని శాసిస్తుంది అని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు.

అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం.. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## నాగర్‌గూడ అభివృద్ధికి కట్టుబడి సేవలందిస్తా..

- **సర్పంచ్ అభ్యర్థి స్వరూప మహేందర్ గౌడ్**

**షాబాద్, డిసెంబర్ 04(సిద్దిపేట పవర్):**

గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడూ అందుబాటులో ఉంటూ సమగ్ర సేవలందించడానికి తన శక్తిని వినియోగిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా షాబాద్ మండలంలోని నాగర్‌గూడలో వారి ప్రచారం ఊపందుకుంది. స్వరూప మహేందర్ గౌడ్ మహిళలు, యువతతో కలిసి ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజా మద్దతు కోసం కోరారు. గ్రామంలో ఎదురయ్యే సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపేందుకు కట్టుబడి పనిచేస్తానని ఈ




సందర్భంగా ఆమె తెలిపారు. అభ్యర్థి పట్ల గ్రామంలోని మహిళలు, యువకులు విశ్వాసం వ్యక్తం చేస్తూ.. అభివృద్ధి లక్ష్యాలకు తోడ్పాటు అందించేందుకు తమ ఓటుతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐబొమ్మ పైరసీ కేసుపై నేడు తీర్పు

- **కస్టడీ పిటిషన్లపై ముగిసిన విచారణ**
- **ఒకే కేసులో ఇన్ని సార్లు కస్టడీ సరికాదన్న రవి తరపు న్యాయవాదులు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కస్టడీ పిటిషన్లపై నాంపల్లి కోర్టులో బుధవారం వాదనలు వినిపించబడ్డాయి. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసిన రవి తరపు న్యాయవాదులు వాదించారు. ఇప్పటికే ఒక కేసులో రవిని 8 రోజుల పాటు విచారించినట్లు పోలీసులు కోర్టుకు తెలిపారు. ఒకే రకమైన కేసులో మళ్లీ కస్టడీ కోరడం, నిందితుడికి బెయిల్ రాకుండా పోలీసులు చూస్తున్నట్లు రవి తరపు వాదనలో తెచ్చారు.

తండేల్, కుబేర సినిమాల పైరసీ కేసులకు సంబంధించి మరింత సమాచారం సేకరించాలని సైబర్ క్రైమ్ పోలీసులు కోర్టుకు తెలిపారు. రవి మొత్తం ఐదు కేసుల్లో నిందితుడు. మొదటి కేసులో అరెస్టు తర్వాత ఐదు రోజుల కస్టడీ,



తర్వాత మరో మూడు రోజులు మొత్తం 8 రోజుల విచారణ జరిగింది. ఇప్పుడు మిగిలిన నాలుగు కేసుల్లో ప్రశ్నించేందుకు మరో వారం రోజుల కస్టడీ కోరారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం కస్టడీ పిటిషన్‌పై తీర్పు రేపు (డిసెంబర్ 5)కు వాయిదా వేసింది. మరోవైపు రవి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పైనా వాదనలు ముగిసినందున తీర్పు రేపుకు వాయిదా పడింది. రవి ప్రస్తుతం చంచల్గూడ జైలులో ఉన్నాడు.

## అవినీతి అనకొండ ల్యాండ్ రికార్డు
# ఏడీ శ్రీనివాస్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

ఆస్తులు ఒక్కొక్కటిగా బయటపడ్డాయి.

**ఆరు ప్రాంతాల్లో ఏకకాల సోదాలు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఏకకాలికంగా ఏర్పాటు చేసిన బృందాలు మొత్తం ఆరు చోట్ల సోదాలు నిర్వహించాయి. ఈ దాడుల్లో ఏసీబీకి దొరికిన ఆస్తుల వివరాలు అధికారులను కూడా ఆశ్చర్యానికి గురిచేశాయి. ఏసీబీ సమాచారం ప్రకారం, ఏడీ శ్రీనివాస్ క్రింది ఆస్తులను అక్రమ మార్గాల్లో కూడబెట్టినట్టు ప్రాథమికంగా నిర్ధారణ అయింది:

హైదరాబాద్-రాయదుర్గం మై హోం భుజలో విల్లా/ఫ్లాట్, కర్ణాటకలో 11 ఎకరాల వ్యవసాయ భూమి, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో మరో 11 ఎకరాల భూమి, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నాలుగు ప్లాట్లు, నారాయణపేటలో రైస్ మిల్లు, అదనంగా మూడు ప్లాట్లు, ఈ ఆస్తులన్నీ ఆయన అధికారిక ఆదాయానికి ఏ మాత్రం సరిపోకుండా ఉన్నాయని ఏసీబీ పేర్కొంది.

ఏసీబీ స్వాధీనం చేసుకున్న ఆస్తులు,రూ. 5 లక్షల నగదు, 1.6 కిలోల బంగారం, 770 గ్రాముల వెండి, 2 కార్లు, బ్యాంకు పాస్‌బుక్లు, ప్రాపర్టీ డాక్యుమెంట్లు, కీలక పత్రాలు, సోదాల అనంతరం శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారికంగా అరెస్టు చేసి, మరింత విచారణ కోసం తమ కస్టడీలోకి తీసుకుంది. అక్రమాస్తుల కేసులో మరిన్ని కీలక వ్యక్తులు చేరుకున్నారా? అనే కోణంలో కూడా విచారణ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు ఈ దాడులు ఇంకా కొన్ని రోజులు కొనసాగవచ్చని సంకేతాలు ఇస్తుండటం గమనార్హం. ల్యాండ్ రికార్డు విభాగంలో జరుగుతున్న అవినీతి వ్యవహారంపై కూడా ఏసీబీ దృష్టి పెట్టినట్టు సమాచారం.





# నన్ను సస్పెండ్ చేసి రోడ్డు మీద వేశారు

**మొదటిపేజీ తరువాయి**

పోరాటం చేశాం.. మళ్లీ తెలంగాణ ప్రజల కోసం రోడ్లపై ఉండి పోరాటం చేస్తాను' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఓట్లు ఉన్నప్పుడే పార్టీల నాయకులు వస్తారు.. కానీ ఓట్లు లేనప్పుడు కూడా జాగృతి మీతో ఉంటుందని తెలిపారు. జాగృతి జనంబాటలో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో గురువారం పర్యటించారు. ఉప్పల్ భగాయత్ వద్ద నిర్మిస్తున్న సివరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ ను, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. మౌలాలితో మహిళలతో మాట్లాడారు. ఎన్నో కలలతో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు కొన్ని పనులు జరిగితే...కాంగ్రెస్ వచ్చాక పరిస్థితి దారుణంగా తయారైందని ఆరోపించారు.పెన్షన్ పెంచుతారని ఓటు వేస్తే ఉన్నవే వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రేషన్ కార్డులు సైతం ఇచ్చే పరిస్థితి లేదని వీటిని అడిగే వాళ్లు కచ్చితంగా ఉండాలి.. అడిగేట్లోళ్లు ఉంటేనే సమస్యలు తీరుతాయన్నారు. ప్రభుత్వాలు మారినప్పటికీ మన పరిస్థితి మాత్రం మారటం లేదన్నారు. ఇప్పుడు ఏ ఎన్నికలు లేవు. మన సమస్యల కోసమే మేము తిరుగుతున్నామన్నారు. ఆ అడిగే పనిని నేను తీసుకున్నా. ఇది ఓట్ల పోరాటం కాదు. సీట్ల కోసం ఆరాటం కాదు అని స్పష్టం చేశారు. చాలా మంది పార్టీ అండ లేదు. నువ్వు ఏం చేస్తావని అడిగారు.. ఆడబిడ్డలు గట్టిగా అనుకుంటే ఏదైనా చేస్తారని నిరూపించేందుకే నేను పోరాటం చేస్తున్నానని స్పష్టం చేశారు. నేను చేసేది తప్పు కాదు. బీద ప్రజల కోసం పంతం పట్టి ముందుకు పోతున్నానని వెల్లడించారు. అంత పెద్ద తండ్రి నీడ నా మీద లేదు. కానీ తెలంగాణ ఆడబిడ్డల నీడ ఉందని నమ్మి ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు.

వేరే చోట శాంక్షన్ అయిన ఎస్టీపీ ని ఉప్పల్ భగాయత్ వద్ద ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పనులు ఆపాలని మహిళలు అడిగితే వారిని నాలుగు పోలీస్ స్టేషన్ల చుట్టు తిప్పడం అన్యాయని, డీజీపీ ఘటనపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. భగాయత్ లో నాలుగు ఎకరాల ఖాళీ స్థలం ఉందని ఓపెన్ జిమ్, పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల ఆమోదంతోనే మూసీ ప్రక్షాళన జరగాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ఫ్లై ఓవర్ ను 14 ఏళ్లుగా నిర్మిస్తూనే ఉన్నారని, ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ ఉప్పల్ ప్రజల పరిస్థితి మారటం లేదన్నారు. 14 ఏళ్లుగా నిర్మిస్తున్నారంటే ప్రజలపై ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని లేదంటే మా సంస్థ తరఫున మేమే ప్రభుత్వం వెంట పడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు.

# శివసేనారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బ్రహ్మచారి.

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 04(సిద్దిపేట పవర్):**




వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తికి చెందిన మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి హైదరాబాద్ లోని శివసేనారెడ్డి ఇంటికి వెళ్లి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శివసేనారెడ్డి రాజకీయ జీవితం మరింత వృద్ధి చెందాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు

# అంజన్న జాతర భక్తుల సౌకర్యార్థం ఉచితంగా పూర్ణం రుబ్బే కార్యక్రమం

**మక్తల్ ప్రతినిధి డిసెంబర్ 04(సిద్దిపేట పవర్):**

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో గత 12 సంవత్సరాల నుండి శ్రీ పడమటి ఆంజనేయస్వామి జాతరకు వచ్చు భక్తుల ఇబ్బందుని గ్రహించి స్వామివారికి సమర్పించే నైవేద్యం కొరకు ఉచితంగా పూర్ణం రుబ్బే కార్యక్రమాన్ని కట్టా సురేష్ కుమార్ గ్రహించి పుష్కర కాలం (12) సంవత్సరాల క్రితం రెండు (2) గ్రాండ్లతో ప్రారంభించి ఆంజనేయస్వామి రథోత్సవం రోజున 7, 8 గ్రాండ్లను అందుబాటులో ఉంచారు. ఇట్టి కార్యక్రమాన్ని స్వర్గీయ కట్ట శారదమ్మ జయరాములు గార్ల జ్ఞాపకార్థం స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడం భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంది అని, ఇట్టి కార్యక్రమాన్ని ఈ సంవత్సరము 13వ సంవత్సరము కూడా ఆర్యవైశ్య సంఘము, యువజన సంఘము సభ్యుల సహకారంతో కొనసాగిస్తున్నామని వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సినియర్ నాయకులు కట్ట సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, ఆళ్లగడ్డ శ్రీనివాస్, రవి వాచ్మెన్, బిలకంటి జగదీష్, కొండ వెంకటేష్, ఏపూరి సత్యనారాయణ, కిరణ్, బిలకంటి శ్రీనివాస్, రంగనాథ్, కొత్త సుజిత్, వెంకటేష్, గురు స్వామి, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# భారత్‌లో అడుగుపెట్టిన పుతిన్

- **ఘన స్వాగతం పలికిన ప్రధాని మోడీ**
- **రష్యా అధ్యక్షుడికి విందు ఇవ్వనున్న ప్రధాని**
- **నేడు భారత్, రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశం**
- **రక్షణసహా కీలక ఒప్పందాలపై చర్చలు**

**న్యూఢీల్లీ, (సిద్దిపేట పవర్):**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బుధవారం సాయంత్రం భారత్‌లో అడుగుపెట్టారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఆయన భారత్‌కు చేస్తున్న తొలి పర్యటన ఇది కావడం విశేషం. 2021 డిసెంబర్‌లో జరిగిన వార్షిక శిఖరాగ్ర సమావేశం తర్వాత మూడేళ్ల తర్వాత పుతిన్ దిల్లీ చేరుకోవడం రాజకీయంగా, వ్యూహాత్మకంగా ప్రాధాన్యత సంతరించింది.

ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా దిగిన విమానాశ్రయానికి చేరుకొని పుతిన్‌కు స్వాగతం పలికారు. ఢిల్లీ సమీపంలోని పాలం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఇద్దరు నేతల మధ్య గౌరవ వందనం, ఆలింగనం జరిగింది. అనంతరం ఇద్దరూ ఒకే వాహనంలో ప్రధానమంత్రి అధికారిక నివాసం 7, లోక్‌కల్యాణ్ మార్గ్‌కు బయలుదేరారు. రాత్రి ప్రధాని మోదీ పుతిన్‌కు ప్రైవేట్ విందు ఏర్పాటు చేశారు. పుతిన్‌కు ఎంతో ఇష్టమైన రష్యన్ వంటకాలు ఈ విందులో ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయని తెలుస్తోంది.

శుక్రవారం భారత్, రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రక్షణ, ఆయుధ తయారీ, ఇంధనం, అంతరిక్షం, అణు ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక బదిలీ తదితర రంగాల్లో పలు మైలురాళ్ల ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ఇప్పటికే రష్యా నుంచి ఎస్400 వైమానిక రక్షణ వ్యవస్థ సరఫరా, బ్రహ్మోస్ క్రూయిజ్ మిస్సైల్ ఉమ్మడి ఉత్పత్తి, అకులా తరగతి అణ్వాయుధ సామర్థ్యం గల జలాంతర్గాముల లీజు వంటి ప్రాజెక్టులు రెండు దేశాల సన్నిహిత సంబంధాలకు నిదర్శనం.




ప్రస్తుతం రష్యా నుంచి చవకైన చమురు, గ్యాస్ దిగుమతులు భారత్‌కు ఎంతో మేలు చేస్తున్నాయి. అమెరికా, ఐరోపా దేశాలు రష్యాపై ఆంక్షలు విధించినా భారత్ తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకుంటూ రష్యాతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో అమెరికా భారత్‌పై అదనపు సుంకాలు, ఆంక్షల బెదిరింపులు చేస్తున్న వేళ పుతిన్ పర్యటనకు అంతర్జాతీయ రాజకీయ ప్రాధాన్యత ఎక్కువైంది.

పుతిన్ ఢిల్లీ బయలుదేరే ముందు ఇచ్చిన ప్రకటనలో, "భారత్‌తో సంబంధాలు రష్యాకు ప్రత్యేక ప్రాధాన్యత కలిగినవి. ఇంధనం, రక్షణ, అంతరిక్షం, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టులను వేగవంతం చేయడమే లక్ష్యం. భారత్ నుంచి దిగుమతులను మరింత పెంచుకుంటాం" అని స్పష్టం చేశారు.

మొత్తం మీద ఈ రెండు రోజుల పర్యటన రష్యాభారత్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త ఊపిరి పోస్తుందన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2025 నాటికి రెండు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు చేరే లక్ష్యం సాధికారత వైపు మరో అడుగు పడనుంది.

# చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మీడియా సమావేశం

**కరీంనగర్, డిసెంబర్ 04(సిద్దిపేట పవర్):**

ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవ సభలను వెంటనే నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను కోరారు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్. గురువారం జిల్లా కేంద్రంలో ని ఒక హోటల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నికల కోడ్ వర్తించదా అని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి ఒక ముఖ్యమంత్రిగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విజయోత్సవ సభలు చేస్తున్నటువంటి సోయిలేని ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే వారు రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంటే విజయోత్సవ సభలు పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు. నిన్న హుస్నాబాద్ లో జరిగిన విజయోత్సవ సభకు గ్రామీణ ప్రాంతాల్లో నుండి ప్రజలను తరలించడం, స్కూల్ పిల్లల్ని తరలించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం



చేస్తూ విజయోత్సవసభల పేరిట ఎన్నికల సభ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీలు నెరవేర్చి విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి 420 హామీలను నెరవేర్చి విజయోత్సవ సభలు నిర్వహించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ స్పందించి విజయోత్సవ సభల ను నిలిపి వేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో పాటు..ఫ్యాక్స్ చైర్మన్ తిరుమల్ రావు, గట్టుబుత్కూరు మాజీ సర్పంచ్ విజేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, నాయకులు సత్తినేని శ్రీనివాస్, నవీన్ రావు చొప్పదండి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలు

**మక్తల్ ప్రతినిధి డిసెంబర్ 4(సిద్దిపేట పవర్):**

కన్నులపండువగా రథోత్సవంపాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన పట్టణ పురవీధులు మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం సాయంత్రం జరిగిన రథోత్సవం ఆద్యంతం కన్నులపండువగా సాగింది. రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆంజనేయ స్వామి గుడి పరిసరాలాన్నీ జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మారుమ్రోగిపోయాయి. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ ప్రాంత ప్రజల ఇలవేల్పు, ఆరాధ్య దైవం అయిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 2 నుండి అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయని, వారం రోజులపాటు జరిగే ఈ జాతరలో అనేక పూజాది క్రతువులు, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించబోతున్నాయని మంత్రి తెలియజేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. నేను స్వతహాగా స్వామివారి భక్తుడనని, ఈయేడాది జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ప్రత్యేక శ్రద్ధతో ఈ జాతర కోసం అన్నీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధి కోసం స్వామివారి కోనేరును సొంత నిధులతో పునఃనిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలియజేశారు. పడమటి అంజన్న జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శనం చేసుకోవాలన్నారు. స్వామివారి కృపా కటాక్షాలు మక్తల్ నియోజకవర్గ ప్రజల మీద, తెలంగాణ ప్రజల మీద ఉండాలని, రాష్ట్ర ప్రజానీకం ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ యేడాది జాతర మరింత శోభాయమానంగా కొనసాగాలని వాకిటి శ్రీహరి కోరారు.







# రూ.300 కోట్ల భూవివాదం.. మంత్రి పొంగులేటి కంపెనీపై ఎఫ్ఐఆర్!

- **మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సంస్థపై భూకబ్జా ఆరోపణలు**
- **హైదరాబాద్ శివార్లలో రూ.300 కోట్ల విలువైన భూమిపై వివాదం**
- **అర్ధరాత్రి జేసీబీలతో ప్రహరీగోడ, గోశాలను కూల్చివేశారని ఫిర్యాదు**
- **రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు పలువురిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు**
- **ఆరోపణలు నిరాధారం అన్న మంత్రి పొంగులేటి**

**తెలంగాణ బ్యూరో డిసెంబర్ 04(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి చెందిన నిర్మాణ సంస్థపై భారీ భూకబ్జా ఆరోపణలు వెల్లువెత్తాయి. హైదరాబాద్ శివార్లలో రూ.300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలతో మంత్రి కుమారుడు హర్షా రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఉన్న తమ భూమిని కబ్జా చేసేందుకు నవంబర్ 30వ తేదీ అర్ధరాత్రి ప్రయత్నం జరిగిందని పల్లవి షా అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 70 మంది ముసుగులు ధరించిన వ్యక్తులు నాలుగు జేసీబీలతో అక్రమంగా ప్రవేశించి, ఆస్తి చుట్టూ ఉన్న ప్రహరీ గోడను ధ్వంసం చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిని అడ్డుకోబోయిన తమ సిబ్బంది శివ చరణ్, శ్రీను, ధరంపాల్‌పై దాడి చేసి, చట్టవిరుద్ధంగా నిర్బంధించారని తెలిపారు. భూమికి సంబంధించి జిల్లా కోర్టు, హైకోర్టు నుంచి ఇంజక్షన్ ఉత్తర్వులు ఉన్నాయని చెప్పినా దుండగులు వినలేదని, స్థలంలోని గోశాలను, సెక్యూరిటీ గార్డు టెంట్‌ను కూడా కూల్చివేశారని బాధితురాలు ఆరోపించారు. దుండగులు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరు చెప్పినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. పల్లవి షా ఫిర్యాదు మేరకు పోలీసులు రాఘవ కన్‌స్ట్రక్షన్స్, న్యూజెన్ బిల్డర్స్ సంస్థలతో పాటు సుధీర్ షా, ప్రశాంత్ తదితరులపై అక్రమ చొరబాటు, దాడి, అక్రమ నిర్బంధం వంటి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖండించారు. తన కుటుంబ సంస్థపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న భూవివాదమని, దీనితో తమ సంస్థకు ఎలాంటి

# 400 మంది పేదలకు విద్యార్థి మోక్షిత్ పుట్టినరోజు అన్నదానం.

- **తండ్రి సుమన్ను అభినందించిన సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్.**

**శంకర్ పల్లి డిసెంబర్ 04(సిద్దిపేట పవర్):**



నిరుపేదలకు కార్మికులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యం అని తద్వారా సమాజంలో మానవత్వం వెల్లి విరుస్తుందని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నాడు శంకర్ పల్లి కి చెందిన కాంట్రాక్టర్ సుమన్ కుమారుడు విద్యార్థి జి మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో, నిరుపేద గుడిసె వాసులకు, రైల్వే స్టేషన్ ప్రాంతంలోని అభాగ్యులకు, కూలీలకు, మోకిలా తాండలోని కార్మికులకు, కర్షకులకు మొత్తం 400 మందికి అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ సంపాదనలో కొంత దానం చేయడం పేదలకు సహాయం చేసే దృక్పథం ప్రతి ఒక్కరిలో రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థి తండ్రి సుమన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా చేయాలన్నారు. అనంతరం విద్యార్థి మోక్షిత్ ను నిరుపేదలందరూ అభినందించి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జనరల్ సెక్రెటరీ వేనేంద్ర చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవీందర్ కరాటే బ్లాక్ బెల్ట్ మరియు ప్రణీత్ కన్స్ట్రక్షన్ డెవలప్మెంట్ ఓనర్ దేవుల నాయక్, కృష్ణా, రమేష్, నరేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ప్రజాసేవకు గ్రామ అభివృద్ధి కోసం సహకరించండి

- **కాస పుష్ప కిష్టయ్య సర్పంచి అభ్యర్థి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 4 ప్రతినిధి**



సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో స్థానిక సర్పంచ్ ఎన్నికల సంగ్రామంలో సామాన్య కుటుంబం నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి కాసా పుష్ప కిష్టయ్య గ్రామ అభివృద్ధి కోసం అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉండే గ్రామంలోని ముఖ్య సమస్యలు విద్యార్థులకు డిగ్రీ కళాశాల ప్రారంభిస్తానని నూతన బస్టాండ్ నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేస్తానని హామీలకే పరిమితం కాకుండా తనను గెలిపిస్తే గ్రామానికి అభివృద్ధి వైపు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు మిడిదొడ్డి గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రజలతో ఉంటూ ప్రజాస్వామ్యానికి కట్టుబడి గ్రామ రూపురేఖలు మార్చడానికి ప్రజల సమస్యలను నా సాయశక్తుల వరకు నెరవేరుస్తానని, మీ ఆపదలో సంపదలో పదవి ఉన్నా లేకున్నా మీ తోడు ఉంటానని, మీకోసం మన గ్రామ అభివృద్ధి కోసం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని నామినేషన్ వేసి సర్పంచ్ బరిలో ఉన్న కాసా పుష్ప కిష్టయ్య ను నమ్మకంతో నా అక్కచెల్లెలు నా అన్నతమ్ముళ్లు వచ్చి నన్ను గెలిపిస్తారని నమ్మకంతో ప్రజల ఆశీస్సులతో మీలో ఒకడిగా, మీకోసం నేను ప్రజలు గుర్తి ంచి కాస పుష్ప కిష్టయ్యని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన తెలిపారు.

# బీసీ బిడ్డను కిడ్నాప్ చేసిన సందీప్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- **బీసీ ఎస్సీ ఎ స్టీ జేఏసీ నాయకులు నవీన్ గౌడ్, బత్తుల చంద్రం డిమాండ్**

**సిద్దిపేట, డిసెంబర్ 4;**



నల్లగొండ జిల్లా ఎల్లమ్మ గూడ గ్రామం సర్పంచ్ స్థానం జనరల్ స్థానం కావడంతో పోటీలో నిలిచిన యాదవ బిడ్డ ను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురి చేసిన సందీప్ రెడ్డి అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ ఎస్సీ ఎ స్టీ జేఏసీ నాయకులు నవీన్ గౌడ్, బత్తుల చంద్రం డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా నామినేషన్ వేసిన మామిండ్ల యాదగిరిని తన భార్య నాగలక్ష్మి అనే బిసి బిడ్డను అగ్రవర్ణ దురాహంకారంతో పోటీ చేయవద్దని హింసించడం సరికాదన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు మీడియాతో మాట్లాడారు. జనరల్ స్థానం అంటే అది ఓసిలకు కాదని ప్రతి ఒక్కరికి పోటీ చేసే హక్కు ఉంటుందని తెలిపారు. ఒక బిసి వ్యక్తిని కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసిన ఎప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సందీప్ రెడ్డి తన అనుచరులపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టి జేఏసీ నాయకులు ఐలయ్య, బోయ రాములు, మహేందర్, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

# నా భార్య గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి సేవ చేస్తా . వార్డుయువతకుకటింగ్ ఫ్రీ

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ న్యూస్డి**



సెంబర్ నాలుగు ప్రతినిధి ఆశరాజు నా భార్యను వార్డు సభ్యురాలుగా ఓటు వేసి గెలిపించండి ఐదు సంవత్సరాలు తమ వార్డు సభ్యులకు కటింగ్. షేవింగ్ ఉచితంగా చేస్తానని ఓ బారు బారు వ్యక్తి ప్రకటించాడు గ్రామంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ర గోత్తంపల్లి గ్రామానికి చెందిన (శివాని శ్రీకాంత్) 6 వార్డు సభ్యులుగా గ్రామంనుండిపోటీలోఉన్నారువృత్తిరీత్యావీరు నాయిని బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు కావడం వారు ఉన్న వార్డు అభివృద్ధి లేకపోవడంతో నా వాడుకు నేను ఏదైనా చేయాలనే సంకల్పంతో ఈ యువ జంట వార్డు సభ్యులుగా గెలిపించాలంటూ బరిలో ఉన్నామంటున్నారు ఈసందర్భంగాచేతన్మాట్లాడుతూ మావార్డు అలా వెనకబడి ఉంది కాబట్టి వార్డును అభివృద్ధి చేస్తానని ఆ భార్యకు ఓటు వేసి గెలిపించాలని ఐదు సంవత్సరాలు మా వార్డు సభ్యులకు కటింగ్ సేవింగ్ ఉచితంగా చేస్తానన్నారు చూడాలి మరి ఈ నాయి బ్రాహ్మణుని మాటకు కట్టుబడి ఉండి ఆ గ్రామ వార్డు సభ్యులు శివానికి ఓటు వేసి గెలిపిస్తారో లేదో చూడాలి

# డాక్టరేట్ అందుకున్న విద్యావేత్త థామస్



ఉన్నత విలువలతో కూడిన ఉత్తమ విద్యను బోధిస్తూ.. పేద విద్యార్థుల్లో అక్షర జ్యోతులను వెలిగిస్తున్న విద్యావేత్త థామస్ ను డాక్టరేట్ వరించింది. థామస్ సిద్దిపేట గాయత్రి హైస్కూల్ ప్రిన్సిపల్, దక్షిణ భారతదేశంలో పేరుగాంచిన విద్యాసంస్థల్లో గత 30 సంవత్సరాలుగా సేవలందిస్తూ.. పేద విద్యార్థుల ఉన్నతికి విశేష కృషి చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. విద్యాభివృద్ధికి తామస్ చేస్తున్న సేవల గాను ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ మణిపూర్ వారు సముచితంగా గౌరవించి ఆయనకు మంగళవారం డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరించింది. థామస్ పురస్కారం అందుకున్న సందర్భంగా విద్యా సంస్థల యజమాన్యాలు, విద్యావేత్తలు ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# గ్రామాభివృద్ధి కొరకు పాటుపడుతా

- **కొత్త దొమ్మాట సర్పంచ్ అభ్యర్థి సబ్బని నవనీత తాండ్ర ఆంజనేయులు**

**చేర్యాల, డిసెంబర్ 4 (సిద్దిపేట పవర్)**




కొత్త దొమ్మాట గ్రామ అభివృద్ధి కొరకు పాటు పడతామని సర్పంచ్ అభ్యర్థి నవనీత ఆంజనేయులు తెలిపారు..ఈరోజు వారు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు, ఈ సందర్భంగా నవనీత ఆంజనేయులు మాట్లాడుతూ యువత కి అవకాశం ఇవ్వాలి అని వారు తెలిపారు, గ్రామంలో అన్ని రకాల వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. గ్రామ ప్రజలందరూ తమకు ఓటు వేసి గెలిపించాలి అని నవనీత ఆంజనేయులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# నాతో ఒక్క అడుగు మార్పుకు ముందడుగు

- **ప్రచారంలో హోరు లో బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి కేశమైన మహేందర్ యాదవ్**
- **కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**





జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామ బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి కేశమైన మహేందర్ యాదవ్ నాతో ఒక్క అడుగు మార్పుకు ముందడుగు ప్రచారం హోరులో దూసుకుపోతు ప్రజల మన్నలు మెప్పు పొందుతూ ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి కేశమైన మహేందర్ యాదవ్ మాట్లాడుతూ నాతో ఒక్క అడుగు వేదం మార్పుకు ముందడుగు వేదం అంటూ గ్రామంలో ప్రచారంలో దూకుపోతు గెలిపే లక్ష్యం గా ప్రజల మన్ననలు పొందుతూ గ్రామ సమస్య లు అడిగి తెలుకుంటూ పరిష్కారం చేసే దిశగా గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని గ్రామానికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ యాదాద్రి భువనగిరి హైదరాబాద్ రాణిగంజ్ డిపోలా నుండి బస్ సౌకర్యం కలిపించి గ్రామం నుండి రాజాపేట వరకు డబ్బుల్ రోడ్డు వేయిస్తానని, గత పాలకుల హయాంలో చేయలేని పనులు చేసి చూపిస్తానని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరీష్ రావు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆశీస్సులతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అదేవిధంగా కత్తెర గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రాచమల్ల బంగారి రెడ్డి మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భాస్కర్ గ్రామ శాఖ సభ్యులు జూపల్లి మధు బొల్లు పెద్దులు భాస్కర్ రెడ్డి దేవేందర్ నాగరాజ్ బొల్లు పెద్దులు దయాకర్ రెడ్డి సతీష్ కె పెద్దులు రాజు ప్రశాంత్ మహేష్ యాదవ్ చిన్న వంశీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ న్యూస్ డిసెంబర్ 4 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా లోని మండల కేంద్రంలోని సీసీ కెమెరాలు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారు. గ్రామంలోని ఏ వీధికి వెళ్ళిన సీసీ కెమెరాలు కనెక్షన్లన్నీ ఓడిపోయి కెమెరాలు ఎటువైపు చూస్తున్నాయి కనీసం సీసీ కెమెరాలను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గ్రామంలో చౌరస్తాల వద్ద మెయిన్ రోడ్డు పైన కెమెరాల పరిస్థితి ఎలా ఉందో సీసీ కెమెరాల వద్దకు వెళ్తే తెలుస్తుంది. గ్రామంలో ఏదైనా సంఘటన జరిగితే ఎలా గుర్తుపట్టారు. సీసీ కెమెరాలు అసలు పనిచేస్తున్నాయా లేదా కెమెరాల కనెక్షన్లన్నీ ఊడిపోయి ఎటు వైపు చూస్తున్నాయో కెమెరాలు ఎవరికి అర్థం కాని రీతిలో సీసీ కెమెరాలు కనిపిస్తున్నాయి. గ్రామంలో గత రెండు సంవత్సరాల కింద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇప్పుడే ఇలా అయితే ఎలా అంటున్నారు అధికారులు స్పందించి వెంటనే సీసీ కెమెరా లను పనిచేసే విధంగా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



# అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

- **మిరుదొడ్డి ఎస్ఐ సమత**



సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి పరిధిలోని గ్రామాలలో విచ్చలవిడిగా అక్రమంగా గ్రామాలలోని ప్రజలు నివసించే వీధులలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అంటున్న మిరుదొడ్డి ఎస్సై సమత ప్రజలను ఇబ్బందులకు గురి చేసే బెల్టు షాపు యజమానులపై కేసులు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా ఎవరైనా గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ఓటు ను నమ్ముకోండి..అమ్ముకోకండి

**చేర్యాల, డిసెంబర్ 4 (సిద్దిపేట పవర్)**



ఓటు అమ్ముకొని గ్రామ భవిష్యత్తును అంధకారం లోకి నెట్టొద్దని వీరన్నపేట యువజన నాయకులు కుంటి భాను తెలిపారు..అంబేద్కర్ అందించిన గొప్ప అవకాశం ఓటు హక్కు అని దానిని సక్రమంగా వినియోగించుకోవాలి అని భాను తెలిపారు..ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడే నాయకుడికి ఓటు వేయాలి కానీ డబ్బులకు ఆశపడి అర్హత లేని నాయకులకు పట్టం కట్టొద్దు అని భాను అభిప్రాయపడ్డాడు

# ఒక్క అడుగు మాతో వేయండి గ్రామ అభివృద్ధి దిశగా అడుగు వేద్దాం

- **దౌలాపూర్ బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి మంజే లింగం**
- **ప్రచారం లో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి మాజీ లింగం**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామ బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి మంజే లింగం బలపరిచిన అభ్యర్థి గా గ్రామ అభివృద్ధి దిశగా పరుగులు తీసే విధంగా నాతో ఒక్క అడుగు వేయండి అని అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ అభివృదద్దే నా ధ్యేయం అన్నారు. అభివృద్ధి పథం లో గ్రామ సమస్యలు పరిష్కారం చేసే విధంగా మార్పు తీసుకరావడం అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లుకు యువత కు ఈ ఒక్కసారి ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. అదేవిధంగా తమ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ కి వేసి నన్ను ఆశీర్వదిస్తూ ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చిలుకూరి మధుసూదన్ రెడ్డి కొన్నే జయమ్మ పుల్లయ్య ముత్యాలు మంజే నర్సమ్మ రాజు బంగారి సత్యనారాయణ సత్తయ్య బాలరాజు చెట్టి రాంచంద్రం మహిళలు కార్యకర్తలు కర్తలు తదితరులు పాల్గొన్నారు.

